మహబూబాబాద్ పట్టణంలోని తాళ్లపూసపల్లి రోడ్డులో సీసీ డ్రెయిన్ పనులను పరిశీలిస్తున్న చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

మహబూబాబాద్, ఏప్రిల్ 20 : మహబూబాబాద్ పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తిచేయాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని తాళ్లపూసపల్లి రోడ్డులో చేస్తున్న సీసీ డ్రెయిన్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే పనులను అధికారులు పర్యవేక్షించి కాంట్రాక్టర్లతో పూర్తి చేయించాలన్నారు. ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మతులు ఉంటే వెంటనే చేయించాలని సూచించారు. వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వార్డు కౌన్సిలర్ దండెబోయిన వెంకన్న, మార్నేని రఘు, కిరణ్, డౌలాగర్ శంకర్ ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపల్ పరిధి కాపురస్తులుగు శ్రీ బానోతు సుజాత, భర్త: హుస్సేన్, నివాసం: అమనగల్, మండలం మహబూబాబాద్, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 4019/2010, తేది: 04-05-2010 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపల్ పరిధి నందమూరినగర్‌లోని ఇ.నెం. 6-1-108/75/131/3A, విస్తీర్ణం: 109 చ.గ.ల సమము 91.14 చ.మీ.ల గల దానికి హద్దులు తూర్పు: 33 ఫీట్ల గ్రామపంచాయతీ రోడ్డు, పడమర: మల్లయ్య స్థలం, ఉత్తరం: వీరభద్రం స్థలం, దక్షిణం: కూసం వెంకన్న స్థలం.

తేది. 20-04-2024

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ గ్రామ కాపురస్తులుగు శ్రీ బోడ దిలీప్‌కుమార్, తండ్రి: హరి, నివాసం: మహబూబాబాద్, మండలం మహబూబాబాద్, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ గిఫ్ట్ దస్తావేజు నెం. 874/2017, తేది: 23-02-2017 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని సర్వే నెం. 437/C/1, భాతీస్థల విస్తీర్ణం: 403.33 చ.గ.ల సమము 337.23 చ.మీ.లు గల దానికి హద్దులు తూర్పు: దాత భూమి, పడమర: జిల్లా పరిషత్ రోడ్డు, ఉత్తరం: బోడ నాగేంద్రబాబుకు గిఫ్ట్ ఇచ్చిన స్థలం, దక్షిణం: బోడ శివకుమార్‌కు గిఫ్ట్ ఇచ్చిన స్థలం.

తేది. 20-04-2024

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

ఉరేసుకొని యువతి ఆత్మహత్య

అఖిల(ఫైల్)

గూడూరు, ఏప్రిల్ 20 : తన వివాహం విషయంలో తల్లి, నానమ్మ గొడవలు పడడం ఇష్టంలేని ఓ యువతి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మండల కేంద్రంలో శనివారం ఆలస్యంగా వెలుగు చూసింది. ఎస్సై సీహెచ్ నగేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గూడూరుకు చెందిన బండారి అఖిల(19) తండ్రి గతంలో చనిపోయాడు. అఖిలకు వివాహం చేయాలని నానమ్మ, తల్లి లలితతో గొడవ పడింది. ఆర్థిక ఇబ్బందులతో వివాహం చేయలేని పరిస్థితి ఉంది. దీంతో మనస్తాపం చెందిన అఖిల శుక్రవారం రాత్రి ఇంట్లోని ఓ గదిలో నిద్రించేందుకు వెళ్లి శనివారం తెల్లవారుజామున అదే గదిలో చీరెతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-323227

ఆదిత్య శ్రీ రియాల్టర్స్ & డెవలపర్స్

★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ మాకు డెవలప్‌మెంట్‌కి ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి సంప్ర: 9394326111, 7981174745.
NTW-323040

CHANGE OF NAME

★I, Aluvala Ilaiah S/o Chandraiah, Age 38 years, Occ: Teacher, Pedda Mupparam Village, Danthalpally Mandal, Mahabubabad District of Telangana State-506324, have changed/corrected my name from ALUVALA ILAIAH to "ALUVALA BHARGUV CHANDRA" for all my records purposes.
NT-2336

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

డాక్యుమెంట్స్ పోయినవి

నేను అనగా బజ్జూరి లక్ష్మి C/o గ్రా॥ తిడుగు. నాకు శివనగర్ (వరంగల్)లో ఇల్లు ఉన్నది. ఇ.నెం. 16-9-273/1, డా.నెం. 5730/07 ఇట్టి ఒరిజినల్ డాక్యుమెంట్స్ జఫర్‌గడ్ నుంచి హన్మకొండకు వెళ్ళే దారిలో ఎక్కడో పోయినవి. కావున దొరికిన వారు వెంటనే క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
Call: 9502593647

మహిళలకు శుభవార్త

★గిజుబాయ్ సెట్విన్ వారి 10 రోజుల వేసవి PPTTC ట్రైనింగ్ ప్రోగ్రాం. ప్లేవే మెథడ్ బోధన. లిమిటెడ్ సీట్లు, Govt. Certificate. 100% Job Placement అవకాశం. Offordable Fee. తేదీలు: 2, మే నుండి 11, మే వరకు. సెల్: 7382733795, హనుమకొండ.
NTW-000

శ్రీకిష్ణ ఆయుర్వేదిక్ క్లినిక్ & మెడికల్ స్టోర్స్

★ కన్సల్టేషన్ సమయం: ప్రతి రోజు సా॥ 5 గం.ల నుండి 8.30 ని.ల వరకు మరియు ప్రతి ఆదివారం ఉ॥ 10 గం.ల నుండి రా॥ 8.30 ని.ల వరకు. Dr. A. APARANJI MD (Ayu), Cell: 8106820311, 9676729606
NTW-000

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

HEALTH CARE

★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం క్యాన్సర్ పేషంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును. సంప్ర॥ 6281476205, 9440325526
KMM_11634

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయం

- వరంగల్ ఎంపీ స్థానంపై సానుకూలంగా సర్వేలు
- ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్, బీజేపీ.. ఎంతకైనా మేం సిద్ధం
- మాజీ మంత్రి దయాకర్‌రావు

బీఆర్ఎస్ పార్టీ పెద్దవంగర కార్యాలయంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పెద్దవంగర, ఏప్రిల్ 20 : వరంగల్ పార్లమెంట్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్ గెలుపు ఖాయమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మోసపు హామీలతో అధికారంలోకి వచ్చిందని, ఏ ఒక్క హామీని అమలు చేయకపోవడంతో ప్రజలు అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎందుకు ఓడించుకున్నామా అని ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హామీలను ఎండగడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కార్యకర్తలు వివరించాలని సూచించారు. వరంగల్ పార్లమెంట్‌లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీకే సానుకూలంగా వచ్చాయని తెలిపారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీలు అన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, కానీ తాము ఎంతకైనా సిద్ధమన్నారు. తన రాజకీయ జీవితంలో పోరాటాలు కొత్తకాదని.. ప్రజల సంక్షేమం కోసం ఎన్నో విధాలా పోరాడానని చెప్పారు. పాలకుర్తి ప్రజలు ఎవరూ అధైర్యపడొద్దన్నారు. కాంగ్రెస్ నాయకులు తమ పార్టీ లోకి చేరేలా పలువురిని ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు.

పెద్దవంగరలో మాజీ మంత్రి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్‌రావు

సొంతగూటికి పార్టీ మండల మాజీ అధ్యక్షుడు

బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి కొడకండ్ల మండల అధ్యక్షుడు శ్రీరాం మధుసూదన్‌రావు పార్టీ ఆవిర్భావం నుంచి కొనసాగి.. ఇటీవల శాసన సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఉప్పరగూడెంకు చెందిన పార్టీ నాయకుడు దుంపల వేణుసాగర్ నాన్నమ్మ ఇటీవల మృతి చెందగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబాన్ని పరామర్శించారు. మండల ఎన్నికల ఇన్‌చార్జి మెట్టు శ్రీనివాస్, రాష్ట్ర జీసీసీ మాజీ అధ్యక్షుడు గాంధీనాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, సుధీర్‌కుమార్, వెంకన్న, సమ్మయ్య, షర్ఫుద్దీన్, సోమనర్సయ్య, రాము, రఘు, వీరన్నయాదవ్, కృష్ణమూర్తి, పటేల్‌నాయక్, రాజేందర్‌నాయక్, లింగమూర్తి, కృష్ణారెడ్డి, హరీశ్‌యాదవ్ పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 20 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ అన్నారు. శనివారం సాయంత్రం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ కురవి మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమె మాట్లాడుతూ కొందరు స్వార్థం కోసమే పార్టీ మారుతున్నారని, వారిని పట్టించుకోవద్దన్నారు. మానుకోట పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. కురవి మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ కురవి మండల నాయకులు

సీఎం సభలో ముదిరాజులకు అవమానం

దంతాలపల్లి, ఏప్రిల్ 20 : ఈనెల 19న మహబూబాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి హాజరైన పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభలో ముదిరాజులను చిన్నచూపు చూసి అవమానించారని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు చిల్లా రామకృష్ణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 1.60లక్షల ముదిరాజ్‌ల ఓట్లు ఉన్నాయని తెలిపారు. అయినప్పటికీ ముదిరాజ్‌లను ఒక్కరిని కూడా వేదికపైకి పిలువకుండా అవమానించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని, ముదిరాజ్‌లను గౌరవించే బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

జాగ్రత్తలతోనే విద్యుత్ ప్రమాదాల నివారణ

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నరేశ్

బయ్యారం, ఏప్రిల్ 20 : విద్యుత్ వినియోగ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను నివారించవచ్చని ట్రాన్స్‌కో జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ జే నరేష్ అన్నారు. మండలంలోని నామాలపాడు ఏకలవ్య మోడల్ స్కూల్‌లో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగం సమయంలో ఏమరపాటు ఉంటే ప్రాణపాయం జరిగే ప్రమాదం ఉందన్నారు. విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలకు గల కారణాలు, జాగ్రత్తలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. స్కూల్ ప్రిన్సిపాల్ రవిబాబు, వైస్ ప్రిన్సిపాల్ గీతా, ట్రాన్స్‌కో ఎస్ఏవో సంతోష్, డీఈలు శ్రీకాంత్, ఏఈ సుమన్, విజయ్, మధుసూదన్, సునీతదేవి, ఏడీఈ ఇందిరా పాల్గొన్నారు.

ఫార్మసీ సబ్ స్టోర్ రూం దగ్ధంపై విచారణ

నెల్లికుదురు పీహెచ్‌సీ సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి

నెల్లికుదురు, ఏప్రిల్ 20: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో శుక్రవారం రాత్రి షార్ట్ సర్క్యూట్‌తో ఫార్మసీ సబ్ స్టోర్ రూం దగ్ధమైన ఘటనపై జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి బానోత్ కళావతిబాయి శనివారం విచారణ చేపట్టారు. ప్రమాదం జరిగిన తీరుపై సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. షార్ట్ సర్క్యూట్ జరిగిన గదిని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఆరోజు రాత్రి 8.45 గంటలకు నైట్ డ్యూటీ సిబ్బంది ఫార్మసీ సబ్ స్టోర్‌రూంను శుభ్రపరిచి ఫ్యాన్ వేయగా షార్ట్ సర్క్యూట్ ఏర్పడి నట్లు తెలిపారు. మంటలు చెలరేగి మెడిసిన్ అట్ట పెట్టెలు అంటుకొని చెలరేగాయని, ఆర్పేందుకు సిబ్బంది విఫలయత్నం చేశారని పేర్కొన్నారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఫైరింజిన్ మహబూబాబాద్ నుంచి వచ్చేందుకు గంట సమయం పట్టగా మందులు, ఏసీ, కంప్యూటర్, సీపీయూలు కాలి బూడిదయ్యాయని, సుమారుగా రూ.2లక్షల వరకు నష్టం వాటిల్లిందని వివరించారు. సబ్ స్టోర్ రూంలో రెండు రోజులకు సరిపడ మందులు మాత్రమే ఉంటాయని, మిగతావి మెయిన్ ఫార్మసీ స్టోర్ రూంలో నిల్వ ఉంటాయని తెలిపారు. సబ్ స్టోర్ రూం మళ్లీ నిర్మించనున్నట్లు తెలిపారు. జిల్లా వైద్యాధికారుడు అంబరీశ్, ఇన్‌చార్జి డీపీహెచ్ఎన్ కె.మంగమ్మ, మండల మెడికల్ ఆఫీసర్ వంశీ కృష్ణ, వైద్య సిబ్బంది గోపాల్ రావు, వెంకటేశ్వర్లు, రవి, పద్మ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాల కల్పనలో విఫలం

దంతాలపల్లి, ఏప్రిల్ 20: ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలకు సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఏకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు ఊడుగుల లింగన్న అన్నారు. మండలంలోని కుమ్మరికుంట్లలో పెద్ద చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీలతో మాట్లాడారు. ఎండ తీవ్రంగా ఉన్నందున పని ప్రదేశాల్లో తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు, నీడ కోసం టెంట్, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. కూలీలకు తట్టలు, పారలు, పలుగులు ఇవ్వాలని కోరారు. ప్రమాద బీమా కల్పించి, ప్రమాదంశాత్తు మృతిచెందిన వారికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలన్నారు. వారానికోసారి వేతనాన్ని చెల్లించాలని, రెండు పూటలా ఫొటోలు తీసే నిబంధనను రద్దు చేయాలని కోరారు. నాయకులు చిర్ర యాకయ్య, చిమ్ముల కమలాకర్ పాల్గొన్నారు.

కనీస వేతనం చెల్లించాలి

నెల్లికుదురు: ఉపాధి హామీ పనుల్లో కొలతలతో సంబంధం లేకుండా కనీస వేతనం చెల్లించాలని సీపీఎం మండల నాయకుడు ఇస్సంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని మునిగలవీడులో ఉపాధిహామీ పనుల వద్ద కూలీలకు ఏర్పాటు చేసిన మౌలిక వసతులను శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి పనుల వద్ద టెంట్, తాగునీళ్లు, మెడికల్ కిట్ వంటి కనీస సౌకర్యాలు కల్పించలేదన్నారు. నాగరాజు, వెంకన్న, సంగీత, అనసూర్య, బాలు, ఎల్లమ్మ, వెంకటమ్మ, భద్రమ్మ, జ్యోతి, మురళీ, యాకయ్య, ఐలయ్య, ముత్తయ్య పాల్గొన్నారు.

దంతాలపల్లి : ఉపాధి హామీ పని వద్ద కూలీలతో మాట్లాడుతున్న లింగన్న

పెళ్లి బస్సు ఢీకొట్టి తండ్రీ కొడుకు మృతి

మాటేడు శివారులో ప్రమాదం

జక్కుల హరీశ్, అశ్వత్‌తేజ్ (ఫైల్)

తొర్రూరు/చిన్నగూడూరు, ఏప్రిల్ 20: పెళ్లి బస్సు ఢీకొట్టి బైక్‌పై వెళ్తున్న తండ్రీ కొడుకు అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ప్రమాదం మండలంలోని మాటేడు శివారులో శనివారం సాయంత్రం జరిగింది. ఎస్సై జగదీష్ కథనం ప్రకారం.. చిన్నగూడూరు మండలం గుండంరాజుపల్లికి చెందిన జక్కుల హరీశ్(35), కొడుకు జక్కుల తేజ(5)తో తన బైక్‌పై తొర్రూరు పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బంధువుల శుభకార్యానికి హాజరయ్యాడు. అనంతరం తిరిగి వెళ్తుండగా మాటేడు శివారులో ఖమ్మం నుంచి వరంగల్ వైపు వెళ్తున్న పెళ్లి బస్సు ఎదురుగా ఢీకొట్టి తండ్రీ కొడుకు మృతిచెందారు. బస్సు కొంత దూరం బైక్‌ను ఇడ్చుకెళ్లగా మృతదేహాలు ఛిద్రమయ్యాయి. ఫంక్షన్‌కు హాజరైన బంధువులు, కుటుంబ సభ్యులు చేరుకొని కన్నీరు మున్నీరుగా రోధించారు. అప్పటివరకు పెళ్లిలో ఆడుతూ పాడుతూ సందడి చేసిన బాలుడు మృతిచెందడం అందరినీ కంటిపెట్టించింది. మృతుడికి భార్య గౌతమి, తల్లిదండ్రులు మల్లయ్య, అయిలమ్మ ఉన్నారు. తండ్రీ కొడుకు మృతితో గుండంరాజుపల్లిలో విషాదయఛాయలు అలుముకున్నాయి.

సీఎం రేవంత్‌రెడ్డి సభ అట్టర్ ఫ్లాప్

బీజేపీ ఎంపీ అభ్యర్థి సీతారాంనాయక్

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 20 : సీఎం రేవంత్‌రెడ్డి మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్నాడని బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి హాజరైన మానుకోట బహిరంగసభ అట్టర్ ఫ్లాప్ అయిందని, అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రేవంత్‌రెడ్డిపై ప్రజల్లో భారీగా వ్యతిరేకత వచ్చిందన్నారు. సాగునీరు, తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రూ.2లక్షల రుణ మాఫీ చేయకుండా దేవుడిమీద ప్రమాణం చేయడం సిగ్గుచేటన్నారు. రేవంత్‌రెడ్డి మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావు, కొండేటి శ్రీధర్, విజేందర్, సింగారపు సతీష్, మురళి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి సీతారాంనాయక్

బీజేపీకి చరమగీతం పాడాలి

తొర్రూరు, ఏప్రిల్ 20 : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి చరమగీతం పాడాలని కాంగ్రెస్ వరంగల్ లోక్‌సభ ఎన్నికల ఇన్‌చార్జి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లోక్‌సభ ఎన్నికలపై ఆ పార్టీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కులాలు, మతాలను రెచ్చగొట్టి రామమందిరం పేరుతో రెండుసార్లు అధికారం చేపట్టిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని కోరారు. టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ముత్తినేని సోమేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యానాయక్, రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు సుంచు సంతోష్, గిరగాని కుమారస్వామి, నల్లాల శ్రీరాములు, పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్‌రెడ్డి, కౌన్సిలర్లు భూసాని రాము, నర్కూటి గజానంద్ పాల్గొన్నారు.

చిల్కోడులో రక్తదాన శిబిరం

డోర్నకల్, ఏప్రిల్ 20 : చిల్కోడు గ్రామంలోని రైతువేదికలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 22 మంది రక్తదానం చేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ రక్తదానం చేసి తలసేమియా వ్యాధి పిల్లలకు ప్రాణదాతలుగా సహకరిస్తున్న దాతలకు వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

డోర్నకల్, ఏప్రిల్ 20 : రైలు దిగబోతూ జారి పడి వ్యక్తి మృతిచెందిన ఘటన డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో శనివారం జరిగింది. జీఆర్పీ ఎస్సై సురేశ్ తెలిపిన వివరాలు ప్రకారం.. డోర్నకల్ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫామ్ నంబర్ 4లో నెమ్మదిగా వెళ్తున్న హిమసాగర్ ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి సుమారు 40 ఏళ్ల వయసు గల వ్యక్తి దిగబోయి జారి కింద పడి మృతిచెందాడు. మృతుడు శరీరం రెండు భాగాలైంది. మృతుడి వద్ద దొరికిన బ్యాగులో ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ఖమ్మం అన్నం ఫౌండేషన్ సహాయంతో ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్త